
ప్రజాశక్తి

శనివారం 21 సెప్టెంబర్ 2024





కంటైనర్ టెర్మినల్ తిరిగి ప్రారంభించాలి

ప్రజాశక్తి-వెంకటాచలం

కంటైనర్ టెర్మినల్ లేకపోతే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి జరగదని మండలంలోని అనికేపల్లిలో ప్రచార జాత కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కంటైనర్ టెర్మినల్‌ను కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ఉద్దేశపూర్వకంగానే మూసి వేసిందని, వెంటనే తిరిగి ప్రారంభించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి ఓడూరు వెంకట కృష్ణయ్య కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోగుల శ్రీనివాసులు, షేక్ సిరాజ్, ఎలగందల వెంకటేశ్వర్లు, తొలికొండ వేణు, కృష్ణ, పత్రా వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న దృశ్యం

ఇసుక డ్రెడ్జింగ్‌కు బ్రేకులు..!

- హైకోర్టు నాలుగు వారాలు స్టే
- వినియోగదారులకు తిప్పలు

జిల్లాలో డ్రెడ్జింగ్‌కు బ్రేకులు పడ్డాయి. పూడిక తీత పనుల్లో అధికారపార్టీ నేతలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారంటూ కొందరు హైకోర్టును ఆశ్రయిం చారు. దీనికి స్పందించిన కోర్టు నాలుగు వారాలు పనులు ఆపాలంటూ స్టే విధించింది. మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా మారింది. ఇసుక సకాలంలో అందుబాటు లోకి రాక వినియోగదారులు ఇబ్బం దులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోని ఇసుకకు అడ్డంకులు తగలడంతో మరింత ప్రియంగా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా ప్రజలకు ఇసుక కష్టాలు తీరడం లేదు. గత ప్రభుత్వ ఇసుక విధానం ద్వార భారీగా ధరలు పెరిగి, నిర్మాణ రంగం కుదేలైంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక ఇస్తామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఇసుక విధానం ప్రకటించినా



సుగర్ ఫ్యాక్టరీలో స్థలాన్ని చదును చేస్తున్న దృశ్యం

బాలారిష్టాలు తప్పడం లేదు. గత ప్రభుత్వం కన్నా కొంత ధరలు తగ్గినా ఇసుక ఉచితంగా రావడం లేదు. టన్ను రూ.380 లెక్కల, రవాణా ఛార్జీలు కలిపి భారీగానే వసూళ్ల చేస్తున్నారు. జిల్లాలో గతంలో ఉన్న ఇసుక రీచ్‌లను పక్కన పెట్టారు. మర్రిపాడు, మినగల్లు, పల్లిపాడు, తూర్పు కంభంపాడులోని ఇసుకను నూతన ప్రభుత్వంలోని కొందరు నేతలు అమ్మకాలు చేశారు. ఇటీవల జిల్లాలోని మూడు డ్రెడ్జింగ్ పాయింట్‌లు ఏర్పాటు చేసింది. డీ సిల్టేషనర్ పద్ధతిలో పడవులు పెట్టి ఇసుక బయటకు తీసి, స్టాక్ పాయింట్ ఏర్పాటుచేసి, అమ్మకాలు చేయాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వం టెండర్లు పిలిచింది. పోతిరెడ్డిపాళెం, సంగం, సూరాయపాళెంలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 16 మంది టెండర్లు దక్కించు కున్నారు. ఇతర ప్రాంతాల నుంచి పనులు చేయడానికి వచ్చిన వారికి స్థానిక అధికారపార్టీ నేతలు అడ్డుకున్నారనే విమర్శలున్నాయి. పోతిరెడ్డిపాళెంలో నెల్లూరు నగరానికి చెందిన అదికారపార్టీ నేత ఒకరు,. సంగంలో ఆత్మకూరు ప్రాం తానికి చెందిన మరో అధికారపా ర్టీనేత, సూరాయపాళెంలో సర్వేపల్లి ప్రాంతానికి చెందిన నేత దందా సాగుతుందనే విమర్శలు న్నాయి. బయట వ్యక్తులను పనులు చేయని వ్వకుండా అధికారపార్టీనేతలే అక్ర మాలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యవహారంలో కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. రిట్ పిటిషన్ నెం.20843/2024ను, స్వీకరించిన హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించింది.

ఇసుక మరింత ప్రియం..!

జిల్లాలోని భవన నిర్మాణ కార్మి కు లకు, భవన యజమానులకు ఇసుక మరింత ప్రియంగా మారింది. ప్రస్తుతం ఉన్న ధరలకు కొనుగోలు చేయడానికి అవకాశం ఉన్నా సకాలంలో ఇసుక దొరకడం లేదు. బోట్స్ మెన్ సొసైటీల ద్వారా డ్రెడ్జింగ్ పద్ధతిన ఇసుకను తరలించే పద్ధతిలో జిల్లా శాండ్ కమిటీ నిబంధనలకు తూట్లు పొడిచి, అక్రమార్కులకు పట్టం కట్టి, జిల్లా శాండ్ కమిటీ అనుమ తించినా, నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు కలిగినా తమను డ్రెడ్జింగ్‌కు అనుమతించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొదల కూరు మండలం, సూరాయపాళెం దగ్గర జిల్లా శాండ్ కమిటీ అనుమ తులతో బోట్లతో సహా తరలివచ్చిన శ్రీకష్ణ బోర్డ్స్ మెన్ సొసైటీకి చెందిన బోట్లను లారీ నుంచి కూడా దిగనివ్వ కుండా, అధికార పార్టీ నేతలు అడ్డుకున్నా రు.కలెక్టర్ ఛైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ వైస్ ఛైర్మన్‌గా, సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, అడిషనల్ ఎస్‌పి, రవాణా శాఖ ఉప కమిషనర్, రవాణా శాఖ, నీటిపారుదల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, మైనింగ్ శాఖలకు చెందిన 13 మందితో కూడిన జిల్లా ఉన్నతాధికారులు ప్రభు త్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, అనర్హులకు అనుమతులు మంజూరు చేసి, అర్హులైన వారిపై దౌర్జన్యాలు జరిగినా ఏ మాత్రమూ పట్టించు కోకుండా, అంటిముట్టినట్లు వ్యవహరించడం పలు విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారంతో ఇసుక మరింత ప్రియంగా మారుతోంది. నిర్మాణ రంగం దెబ్బతింటుంది. అధికారులు కోర్టు ఆదేశాలతో ఎలా వ్యవహరిస్తారో చూడాలి.

చంద్రబాబుకు స్వాగతం పలికిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు: ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమంలో పాల్గొనేందుకు ప్రకాశం జిల్లా సంత నూతల పాడు నియోజక వర్గం నాగులు ప్పల పాడు మండలం చదల వాడ గ్రామానికి శు క్రవారం మధ్యాహ్నం విచ్చేసిన ముఖ్యమ ంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు.ఆయన వెంట టిడిపి నాయకులున్నారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇంటూరి

నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన చెస్ పోటీల్లో నారాయణ ఒలంపియాడ్ విద్యార్థులు పాల్గొని పోటాపోటీగా జరిగిన చెస్ కాంపిటీషన్లో అత్యంత ప్రతిభను కనబ రిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకు న్నారు.ఈ విజ యాన్ని సాధించి నందుకుగాను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్ కే ఎన్ సుభాని విద్యార్థులను అభినందించారు. అంతేకాకుండా ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు కేవలం చదువులోనే మాత్రమే కాదు ఆటల్లో కూడా అత్యంత ప్రతిభను కనపర చగలరని నిరూపించారని విద్యార్థులను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరి చారు.చెస్ పోటీలో ద్వితీయ స్థానాన్ని పొందిన విద్యార్థి పి. జయశంకర్‌ను నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి, ఆర్ఐ విజయలక్ష్మి , డీన్ రాము, పాఠశాల పిఇటి బి.మధుబాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

కందుకూరు ఎస్ఐగా సాంబయ్య

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణ ఎస్ఐగా సాంబయ్య శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. సాంబయ్యను కందు కూరి ఎస్ఐగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.



భోజన కార్మికులను తొలగించడం దారుణం

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో అక్రమంగా, ముందస్తు నోటీసులు అంద జేయకుండా, వివరణలు సైతం తీసుకోకుండా అక్రమంగా భోజన కార్మికులను తొలగిస్తున్న అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎపి మధ్యాహ్న భోజనపథకం కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఆ యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనకార్మికులు ధర్నాకార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులపై రాజకీయ వేదింపులు అధికమ య్యాయని, అందులో భాగంగా రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గి పాఠ శాలల ప్రధానో పాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులు కొన్ని మండల కేంద్రాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగిస్తు న్నారన్నారు. ఎటువంటి నోటీసులు అందజేయ కుండా, వివరణలు తీసుకోకుండా అర్ధాంతరంగా వారిని విధుల నుంచి తొలగించిన అధికారులపై ప్రభుత్వం విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో టిపి గూడూరు, వెంకటాచలం మండల పరిధిలోని ఎంఈఓలు, అనికేపల్లి,ఇస్కపాళెం ప్రాంతంలోని పాఠశాలల్లో భోజన కార్మికులను అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రధానో పాధ్యా యులు, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మహిళా సంఘం నాయకులు షేక్ మస్తాన్‌బీ, టి. శివకుమారి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డిస్తున్న కార్మికులను మానసిక వత్తిడికి గురిచేసి విధుల నుంచి తొలగింపు సరికాదన్నారు. జిల్లా అధికారులు ఈ సమస్యపై స్పందించి, తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులను సమన్వయం చేసుకోని జిల్లా వ్యాప్త ఆందోళన చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులురాలు అరిగెల రమమ్మ, ఎస్.వరలక్ష్మి పలువురు మధ్యాహ్న భోజనకార్మికులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న భోజన కార్మికులు

24న ఆర్‌టిఓ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రయివేట్ సంస్థల ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్లు పంపిణీ, లైసెన్లు మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయడాన్ని నిరసిస్తూ ప్రభుత్వమే ఫిట్నెస్ సర్టిఫికెట్లను, లైసెన్సులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో కార్మిక సంఘం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం వేదాయపాళెం ప్రాంతంలోని మన్సూర్ భవన్‌లో జిల్లా ఆటో కార్మిక సంఘం, సిఐటియు రూరల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 24వ తేదిన ఆర్‌టిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముందుగా భక్తవత్సలనగర్ సెంటర్ నుంచి ఆటో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహిస్తారన్నారు. ఆటో కార్మికుల సౌకర్యార్ధం నగరంలోని ఆర్‌టిఏ కార్యాలయం వద్దనే ఫిట్నెస్ సర్టిఫికెట్లు లైసెన్లు మంజూరు చేయాలని, ప్రయివేట్ సంస్థలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ గయాజ్, గోపాల్, వెంకీ, సుధా, రసూల్, శ్రీను, గోపి, ముని, పాల్గొన్నారు.

చక్కెర వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 22వ తేదీన నగరంలోని మినర్వా హోటల్‌లో ఎపిడిఎఫ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై (సుగర్ వ్యాధి) అవగాహన కల్పించనున్నట్లు ప్రముఖ డయాబెటాలజిస్టు డాక్టరు మాదవ్ పావులూరు తెలియజేశారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతేడాది మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, ఈ వ్యాధి తీవ్రతరం కావడంతో అనేక అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుందన్నారు. వ్యాధిగ్రస్తులకు అవగాహన లేకపోవడం వల్ల, నేటి ఆధునిక యుగంలో వైద్యసేవల్లో అందుబాటులోకి వస్తున్న ఆధునిక పద్ధతులపై అవగాహన లేకపోవడం ప్రధాన కారణాలన్నారు. జిల్లాలోని వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వ్యాధి చికిత్సల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి రోగులకు వైద్యసేవలందించాలని పిలుపు నిచ్చారు. సదస్సులో పాల్గొనదలచిన వైద్యులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.



డాక్టర్ మాదవ్ పావులూరు



మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వరరావు

విద్యార్థులు నేరాల జోలికి వెళ్లొద్దు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరులోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు కళాశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థి దశలో ఎటువంటి మార్పులు, చేర్పులు వస్తాయనే విషయాలపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మనిషి ఏ విధంగా గుర్తింపు తెచ్చుకొని గౌరవం గా జీవించాలంటే దానికి సంబంధించిన విషయాలను పూసగుచ్చినట్లు వివరించారు. విద్యార్థి దశలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని అటు తల్లిదండ్రుల మాటలు వింటూ ఇటు కళాశాలలోని అధ్యాపకులు చెప్పిన పాఠాలను జీవిత పాఠాలను అణువణువు నింపుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని తెలిపారు. విద్యార్థులు ఎవరు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సోషల్ మీడియా వైపు ఆకర్షితుల కాకుండా చెడు సావాసాలకు చెడు వ్యక్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. చక్కగా చదువుకొని అధ్యాపకుల మాటల మూటను ఒమ్ము చేయకుండా తల్లిదండ్రుల ఆశలకు ఆశయాలకు గండి కొట్టకుండా ప్రతిభతో విలువలతో జీవించాలన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ తొట్టెంపూడి సుబ్బారావు, మస్తాన్‌వలి, శిరీష, ఉష, శాలిమ,సీతారావమ్మ, శివకుమారి, బాబురావు ,హజరత్ అయ్యా,కట్ట సుబ్బారావు ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:విద్యాశాఖలో ఇటీవల పనిసర్దుబాటు ప్రక్రియలో ఎస్‌జిటిలను హైస్కూల్స్‌కి పంపించడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపిటిఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఇఒను కలిసిన ఏపిటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులకు, పాఠశాలలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.సురేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శిఎం.పిచ్చిబాబు, సభ్యులు సిహెచ్‌వి.క్రిష్ణారెడ్డి, ఎస్‌డి జుల్ఫికర్ ఆలీ, ఏ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు విజన్ సూపర్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ సూపర్బ్ అని, ఎపి నంబర్‌వన్‌గా ఉండాలన్నదే ఆయన దృఢ సంకల్పం అని సర్వేపల్లి నియోజకవర్గం ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో శుక్ర వారం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి మాట్లాడారు. ఆలోచనలో చంద్రబాబు దశాబ్దం ముందుంటారని కొనియాడారు. నిధులు లేకపోయినా వంద రోజుల్లో సిఎం చంద్రబాబు అద్భుత పాలన అందించారని తెలిపారు.సోమిరె డ్డి ఫౌండేషన్ ద్వారా నవంబర్ 9న వెంకటాచలం స్క్రిప్ కళ్యాణమంటపంలో మెగా జాబ్ మేళా ద్వార ప్రముఖ పారిశ్రా మికవేత్తలను రప్పించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

'మన ప్రభుత్వం-మంచి ప్రభుత్వం'


ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం శుక్రవారం ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ కొత్తపల్లెపాలెం గ్రామంలో ప్రజావేదికలో పాల్గొని 100 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానికులకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ వస్తోందన్నారు. పెన్షన్ మూడు నుంచి నాలుగు వేలకు పెంచామన్నారు. డిఎస్‌సి ప్రకటించి 16 వేల పోస్టులు భర్తీ చేయబోతున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే పేదల కడుపులు నింపుతున్నామన్నారు.త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పథకాలు కూడా అమల్లోకి రాబోతున్నాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు,కన్నా ప్రసాద్, పోలుబోయిన శ్రీను, చెంచురామిరెడ్డి,పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



అర్జీలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ

ప్రభుత్వం ప్రజలకు స్వేచ్ఛ నిచ్చింది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : గత ప్రభుత్వానికి భిన్నంగా వంద రోజులు ప్రజా ప్రభుత్వం నడిపామని, ప్రజలకు అన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇచ్చామని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకుందని, దురదృష్టవశాత్తు 100 రోజుల్లో 20 రోజులు వరద ప్రాంతాల్లోనే నిమగ్నం అవ్వాల్సి వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి వైసీపీ శ్రేణులు చేస్తున్న విమర్శలు చూస్తుంటే వారికి ఏం పరిస్థితుల్లో ఏం మాట్లాడాలో తెలిదని అర్థమవుతుందన్నారు. చంద్రబాబు ఇల్లు మునిగిపోతుందని విజయవాడను ముంచేశారని విమర్శలు చేస్తున్నారని, ప్రజలు కొట్టిన దెబ్బతో జగన్మోహన్ రెడ్డికి వైసిపికి వారికి మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారని, ఆయనకు తన అభినందనలన్నారు. కాకాణికి వీధి గొడవలు అలవాటని, విపత్కర పరిస్థితుల్లో కూడా వీధి గొడవలలానే మాట్లాడుతున్నారన్నారు. కాకాణి నియోజకవర్గంలో ఒక దళితుడిని ముస్లిం వ్యక్తిని చంపలేదా.? ఆక్వా రైతును ఇబ్బంది పెట్టి రొయ్యలను సముద్రంలో వదలలేదా.? ప్రశ్నించారు. పేదవారి కోసం కట్టిన 9 లక్షల ఇళ్లు పేదలకు ఇచ్చే మనసు లేని ప్రభుత్వం, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్‌లను రద్దు చేసిన ప్రభుత్వం పేదలను బాగు చేస్తుందా. అన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, రాజా నాయుడు, జాఫర్ షరీఫ్, మొయినుద్దీన్, మన్నెం పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, గంగాధర్, పముజుల ప్రదీప్, ఎల్సీ రమణారెడ్డి, అస్లాం, మునిశేఖర్ నాయుడు, ఆకుల రాజేష్, జాఫర్ ఖాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అబ్దుల్ అజీజ్

స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్) పకడ్బందీగా అమలు చేయడానికి జిల్లాలోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయడానికి జిల్లాస్థాయి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ని 10 మందిని నియమించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అధికారులు జిల్లాలో వారికి కేటాయించిన స్కాన్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసి పది రోజులలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి వైద్యులు, అధికారులు అందరూ సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ ఆనంద్ సూచించారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆనం చెంచు సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యులు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మౌలిక వసతులు, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివద్ధి కార్యక్రమాలను వైద్యులు కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు.

రవాణా శాఖలో ప్రయివేట్ భాగస్వామ్యాన్ని నిలిపివేయాలి



నెల్లూరులో



కందుకూరులో



టిపి గూడూరులో

ప్రజాశక్తి-నెల్లూరు

రవాణా శాఖకు సంబంధించి వాహనాల రిజిస్ట్రేషన్ , ఫిట్నెస్ సర్టిఫికెట్లు మంజూరు, లైసెన్స్ మంజూరు వంటి వ్యవహారాలను ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలకు కట్టబెట్టే చర్యలను తక్షణమే నిలిపి వేయాలని సిఐటియు నగర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఏఐఆర్‌టి డబ్ల్యూఎఫ్ సిఐటియు అనుబంధం నగర కమిటీ ఆధ్వర్యంలో రవాణ రంగంలోని కార్మికులు గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యక్ర మంలో సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటారు యాక్ట్ సవరణ చట్టంలో భాగంగా వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు,డ్రైవింగ్ లైసెన్సు టెస్టింగ్ చేసే ట్రాకులను ప్రయివేటు సంస్థలకు అప్పజెప్పే ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అంతటికీ ఒకే ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లా వ్యాప్తంగా వచ్చే వందలాది వాహనాలు ఫిట్నెస్ లు కాక రోజులు తరబడి అక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. కొత్తగా తెచ్చిన నిబంధనల వలన ఏ ఒక్క వాహనం ఒకేసారి ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసు కోలేరు దీనివలన రోజు ఆటో నడిపితే కానీ పూట గడవని ఆటో డ్రైవరు, సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లే లారీలు, భారీ వాహనాలు ఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి వాహనాలు నిలపాల్సి వస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాహనాల రిజిస్ట్రే షన్లు ఫిట్నెస్ సర్టిఫికెట్ల మంజూ రును ప్రయివేటు కంపె నీలకు ఇచ్చే ప్రతిపాదనను తక్షణమే నిలిపి వేయాలని కోరారు. కార్యక్ర మంలో లారీ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ దామోదర రెడ్డి, మహేష్ రెడ్డి, ఆటో యూనియన్ నగర కార్యదర్శి పి.మురళి లారీ సప్లయర్స్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అంకయ్య, చెంచులు, టాక్సీ యూనియన్ నాయకులు ఖాజా మైనుద్దీన్, మాల కొండయ్య బాక్స్ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కొండ స్వామి నాయుడు, షేక్ ఖదీర్ ఆటో యూనియన్ నాయకులు నివాస్, కాలేషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రయివేటు సంస్థలకు అప్పగించరాదని ఆటో వర్కర్స్ యూనియన్ గుడ్లూరు, కందుకూరు, ఉలవపాడు కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు ఆర్‌టిఒ కార్యాల యం ఎదుట సిఐటియు ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో నెల్లూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ యాక్ట్ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతుందని తెలిపారు. ఇది అమలు జరిగితే ఆటో కార్మికుల ఒదరూ కూడా వీధుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. సెన్సార్ ఫిట్నెస్ ట్రక్కులను వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జివిబి కుమార్, ఎస్ ఎ గౌస్, గుడ్లూరు మండల సిఐటియు కార్యదర్శి కొట్టే వెంకయ్య, గడ్డం రాజేష్,కొట్టే పుల్లయ్య, అంబలకారి చిట్టిబాబు, అక్కిలగుంట జార్జి, కోటేశ్వరరావు, హనుమంతరావు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

డ్రైవింగ్ టెస్ట్ వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సం స్థలకు అప్పగించరాదని ఆటో యూనియన్ జిల్లా అధ్య క్షులు మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టు ల ను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, కేంద్ర ప్రభు త్వం 2019 మోటార్ యాక్ట్ సవరణ చట్టం తీసుకు వ చ్చిందన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోం ద ని ఆయన తెలిపారు.రోజువారీగా ఆటోలు తో లుకుంటూ జీవనం గడుపుతున్న, ఆటో కార్మికులు నెల్లూరు వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవడం వ్యయప్రయాసల తో కూడుకుందని రాజా తెలిపారు.తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ఆర్టిఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాజా తె లిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆటో కార్మికుల హాజరై కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని రాజా కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అపోలో ఆస్పత్రిలో ఫైజర్ 'అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్

ప్రజాశక్తి-నెల్లూరు

వైద్య సేవల రంగంలో అగ్రగామిగా కొనసాగుతున్న అపోలో హాస్పిటల్స్, అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ల ఏర్పాటు చేస్తూ ఓ అడుగు ముందుకు సాగుతుంది. అందులో భాగంగా నగరంలోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో ఫైజర్ సంస్థ సహకారంతో వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఫైజర్ సంస్థ ప్రతినిధులతో కలిసి అపోలో వైద్యులు శుక్రవారం ఈ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అపోలో వైద్యులు డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ బింధు మీనన్, డాక్టర్ ఏకే చక్రవర్తి, డాక్టర్ చిత్రా భక్తవత్సల రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఫైజర్ సంస్థ సహకారంతో, అపోలో హాస్పిటల్స్ ఈ వ్యాక్సినేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రధానంగా ఈ సెంటర్ వృద్ధుల కోసం ఏర్పాటు చేశామన్నారు. వృద్ధులు వివిధ వ్యాధుల బారిన పడకుండా ముందుగానే వ్యాక్సినేషన్ వేసుకునే అవకాశం ఉందన్నారు. న్యూమోకాకల్, ఇన్ ఫ్లూ ఎంజా, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పివి), హెపటైటిస్ ఏ, బి వ్యాక్సిన్‌తో పాటూ టీకా ద్వారా నివారించగల అన్నీ వ్యాధులకు ఇక్కడ వ్యాక్సినేషన్ లు అందుబాటులో ఉంటాయన్నారు. అపోలో హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్ కు వచ్చే రోగులకు సమగ్రమైన, నాణ్యమైన సంరక్షణ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. జీవిత కాల వ్యాక్సినేషన్ అనేది వృద్ధుల జీవిత ప్రమాణాన్ని గణనీయంగా పెంచుతుందని, అందులో పెద్ద వారు వ్యాక్సినేషన్ తీసుకోవడానికి వివిధ పద్ధతుల్లో ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఫైజర్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసినప్రజలు అపోలోలో ఏర్పాటు చేసిన ఈ వ్యాక్సినేషన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అపోలో వైద్యులు డాక్టర్ ఏ. దినేష్ రెడ్డి, డాక్టర్ ఎం.సి.ఎస్. రెడ్డి, ఫైజర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ బిందుమీనన్

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని వీటి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు సిపిఎం నాయకులు అర్జీనిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని, వీటి వల్ల సాయంత్రం 6 గంటల నుండి పట్టణంలో వీధులవెంట ట్రంక్ రోడ్డులో ప్రజలు తిరగలేని పరిస్థితి ఉన్నదన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమల వల్ల పెద్దలు పిల్లలు సక్రమంగా నిద్రపోవట్లేదని దోమలు పట్టణ ప్రజలను పట్టిపీడిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఇప్పటికే సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు బాధపడుతున్నారని ఈ దోమల వల్ల ఇంకా రకరకాలుగా వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వ్యాధులు ప్రబలక ముందే దోమల నివారణ చర్యలు చేపట్టి కలుషితం లేని మంచినీటిని ప్రతిరోజు ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు జి మధుసూదన్ రావు బి కృష్ణయ్య పాల్గొన్నారు.

సమాచారమిస్తే చర్యలు తీసుకుంటాం..



ప్రజాశక్తి-మర్రిపాడు : గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా తమకు వెంటనే సమాచారం ఇస్తే తక్షణమే తగుచర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ అన్నారు. మండలంలోని చుంచులూరులో సిఐతోపాటు ఎస్ఐ శ్రీనివాసరావు గ్రామస్తులతో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ మండల ప్రజలకు రక్షణ కల్పించడానికి నిరంతరం అందుబాటులో ఉంటామన్నారు. గ్రామస్తులు గ్రామంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వారం లోపల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీనిచ్చారు.

ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి-మర్రిపాడు : కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనను పురస్కరించుకొని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించాలని మండల టిడిపి నాయకులు విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ పర్యటనలో టిడిపి మండల అధ్యక్షులు ఆరికట్ల.జనార్దన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి. నారాయణ, బిసిసెల్ అధ్యక్షులు యలగాల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జి క్రిష్ణపాటి మధుసూదన్ రెడ్డి, డీలర్స్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షులు తంగెడుపల్లి. శ్రీనివాసులు, సన్నువారిపల్లి యువనాయకులు గుమ్మరవీంద్రరెడ్డి ఉన్నారు.

'పిఎం విశ్వకర్మ' వార్షికోత్సవం



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రధాన మంత్రి విశ్వకర్మ ప్రథమ వార్షికోత్సవ సంబరాలు స్థానిక సబ్ స్టేషన్ ఎదురుగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో విజయవంతంగా నిర్వాహకులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెట్ శిక్షణ తీసుకున్న పలువురు అభ్యర్థులకు సర్టిఫికెట్లను ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ అందజేశారు. హైదరాబాద్ ఎన్ఎస్‌డిసి విజయరాజు పలు సందేహాలను, పిఎం విశ్వకర్మ సంబంధించిన అనేక విషయాలను తెలిపారు. న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశాంతి అతిథులు ఇరువురిని దుశ్యాలువతో సత్కరించారు. న్యాక్ ఇన్‌ఛార్జి ప్రకాష్ లక్కినేని అధ్యక్షత సమావేశం ప్రారంభించారు. కార్యక్రమంలో సురేష్, నారాయణ, శివశంకర్, సూరిబాబు, ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-అల్లూరు : విక్రమ్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు మేనేజ్మెంట్ వారు కలిసి వరద బాధితుల సహాయ నిమిత్తం శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ – ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్, ట్రెజరర్ రాధాకృష్ణకు, వరద బాధితుల సహాయార్థం రూ.36,000 అందజేశారు. అనంతరం విక్రమ్ స్కూల్ కరస్పాండెంట్ జి.వంశీకృష్ణ మాట్లాడుతూ ఏపిలోని పలు ప్రాంతాలను బీభత్సం చేశాయన్నారు. ఈ విరాళాలకు సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ సభ్యులు నేలపాటి.వెంకట రమేష్ సహకారంతో వారితల్లి నేలపాటి.విజయమ్మ జ్ఞాపకార్థంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్ర గుంటూరు నగరంలోని యాచకులకు, నిరు పేదలకు 100 భోజనం ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ సురేంద్ర మాట్లాడుతూ తమ సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత నేలపాటి.వెంకట రమేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. వెంకట రమేష్ విజయవాడ వరద బాధితులకు సంస్థ ద్వారా అండగా నిలిచారని అన్నారు. ఈ సంద ర్భంగా వారి తల్లి నేలపాటి.విజయమ్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. గుంటూరు నగరంలో తమ సంస్థ ద్వారా యాచకులకు, పేదలకు సేవలందించడమే తమకు ఆనందం అని తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్ శివ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగా ప్రసాద్‌ను శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్‌ను టిడిపి పట్టణ అధ్యక్షులు చండ్రారెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. వారివెంట స్థానికులు వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఆయనను శాలువాలతో సత్కరించారు. ఆదేవిధంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి, రెడ్‌క్రాస్ ప్రతినిధి సాదిక్ హుస్సేన్‌లు కమిషనర్‌ను కలిసి బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు.

క్రీడలతో శారీరక ఆరోగ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : క్రీడలతో శరీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చుని, విద్యార్థులందరూ క్రీడల్లో పాల్గొనాలని సిఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. శుక్రవారం దామరమడుగు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ ఎస్ జి ఎఫ్ గేమ్స్ ఎంపికలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ పోటీలను ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ దినచర్యలో భాగంగా ఆటలు ఆడటం ఆరోగ్యానికి చాలా మంచిదని తెలియజేశారు. భవిష్యత్తులో ధైర్యంగా ఉండాలన్న చక్కని జీవితాన్ని కొనాలన్నా క్రీడల వల్ల జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ కె.రత్తయ్య, ప్రధానోపాధ్యాయులు డి.సర్దార్, ఉపసర్పంచ్ గండవరపు శ్రీనివాసులు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.నరసయ్య, క్రీడాకారులు, ఉపాధ్యాయులున్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పడమటినాయుడుపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు షేక్.రహంతుల్లా అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి స్నేహితుడిగా వెన్నంటి ఉండేవారని, ఒక మంచి స్నేహితున్ని కోల్పోయానని దిగ్భ్రాంతి చెందారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా సాయిప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా షేక్ జిలానీ, శ్రీనివాసులరెడ్డి విధులు నిర్వర్తిస్తున్నారు. 3వ ఎస్ఐగా సాయిప్రసాద్ నియమితులు కావడంతో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సాయిప్రసాద్ గతంలో ఆత్మకూరులో విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన సాయిప్రసాద్ ఎస్ఐ జిలానీ పుష్పగుచ్ఛం అందజేశారు.

23లోగా ఈకెవైసి చేసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలు పండించిన రైతులందరూ 23వ తేదీలోగా పంటల నమోదుకు సంబంధించిన వివరాలతో ఈకెవైసి తప్పని సరిగా చేయించు కోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లావ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లాఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ద్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా సహకార శాఖ అధికారి గురవయ్య పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-వెంకటాచలం : విఎస్‌యు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ –4 ఆధ్వర్యంలో కాకుటూరులోని ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్. ఎస్ యూనిట్–4 వలంటీర్లు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఫోర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి, ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు బి.కల్పన, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కూటమి పాలన అభినందనీయం


కావలిలో కరపత్రాలు పంచుతున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన అభివృద్ధి దిశగా ఎన్నో అడుగులు వేసిందని, వంద రోజుల పాలన అత్యద్భుతమని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ శుక్రవారం కావలి పట్టణంలోని 26వ వార్డులో 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ కరపత్రాలు అందజేశారు. వార్డుకు విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రజల్లో అభద్రతా భావం తొలగిపోయిందని, స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో 'సూపర్‌సిక్స్' పథకాలు ప్రకటించిందని, అందులో ఒక్కో హామీని వడివడిగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, డిఇ సాయిరామ్, కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, జ్యోతి బాబురావు, పోతుగంటి అలేఖ్య, గంగినేని వెంకటేశ్వర్లు, కుట్టుబోయిన బ్రహ్మానందం, పొబ్బా సాయి విఠల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందరోజుల పరిపాలనపై మర్రిపాడులోని మేకపాటి నివాసంలో ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత, గత ప్రభుత్వ పాలనను ఎలా ఉందో తెలుసుకున్నామన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఆరాచకాలు, మహిళలపై అత్యాచారాలు ఎక్కువగా ఉండేవన్నారు. ఆంధ్ర ప్రజలంతా నచ్చే విధంగా సిఎం చంద్రబాబు 100 రోజుల పరిపాలన చేశారని తెలిపారు. వరదల్లోనూ ప్రజలకు నష్టం, కష్టం కలగకుండా పనిచేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని 17 సచివాలయాలలో ప్రభుత్వ వంద రోజుల పరిపాలన వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, గ్రామ సర్పంచ్ ఎస్‌కె బీబీజాన్, ఉప సర్పంచ్ గంగవరపు చెన్నప్పనాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షులు శాఖాపురం.సురేష్, టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్‌బాషా, మానం హనుమయ్య, సయ్యద్ జిలాని, షేక్ జానీ, టి నరేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -వరికుంటపాడు : రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని 24 పంచాయతీల్లో ప్రభుత్వ అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులతో ఇంటి ఇంటికి తిరిగి అంటించారు. గొల్లపల్లి గ్రామంలో, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగవరపు శివరామయ్య మాజీ సర్పంచ్ గంగవరపు పుల్లయ్య ఆధ్వర్యంలో కరపత్రా లను ఇంటి ఇంటికి తిరిగి అంటించారు. సచివాలయ సిబ్బంది కేశవ, టిడిపి నాయకులు పద్మయ్య, ప్రసాద్, నాగ శేషు, లిక్కయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రతి గడపకు వెళ్లి స్టిక్కర్లు అంటించి, వంద రోజులల్లో చేసిన మంచి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను అందజేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలనలో ప్రజల అభీష్టం మేరకు వారిని అభివృద్ధి చేసేలా పరిపాలన సాగిస్తున్నారని చెర్లోయడవల్లి మాజీ సర్పంచ్ కేత విజయభాస్కర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు ఎంఎల్ఎ, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది శ్రీను, సుప్రజ, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తోందని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కొడవలూరులోని పీర్లచావిడి సెంటర్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లిన ఎంఎల్ఎ 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల నివేదికను ప్రజలకు అందించారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న ఎంఎల్ఎకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి మంగమూరు శ్రీహరిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, శేఖర్ రెడ్డి, రాజేంద్ర, వెంకటరమణారెడ్డి, చక్కా మదన్‌రెడ్డి, నరేంద్ర, యాకసిరి వెంకట రమణమ్మ, జిలానిబాషా, నక్క రమణయ్య, నాయబ్ రసూల్, పంది శ్రీనివాసులు, బుజ్జిరెడ్డి, వెంకీ, విజయ్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాధరావుపేట బిట్–2 సచివాలయ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు లేళ్లపల్లి సుధీర్‌బాబు, శివకోటయ్య, రంగయ్య, ఎస్‌కె రఫీ, బొంత సుధీర్, కార్యదర్శి చైతన్య, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.


దళితులతో మాట్లాడుతున్న వృకాసం నేతలు

దళితులపై వివక్ష దారుణం

- వృకాసం నేతలు ఖండన

ప్రజాశక్తి-కావలి

మండలంలోని నారాయణపురం దళితులు, గిరిజనులపై గ్రామంలో ఇతర కులాల వారు దేవాలయాల్లో పూజల సమయంలో కుల వివక్ష పాటించి ఇబ్బందులు పెట్టడం కుల దురహంకారం అని, దానిని రూపుమాపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ళురు మాల్యాద్రి ప్రభుత్వ అధికారులను కోరారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన నారాయణపురం గ్రామాన్ని సందర్శించారు. అక్కడి దళితులు, గిరిజనులను కలిసి, వారు ఇతరకులాల వారి ఆగడాలను అడిగి తెలుసుకున్నారు. పూజల సమయంలో దళితులు, గిరిజనులను ముందుగా కృష్ణుడి దేవాలయంలోనికి రానివ్వడం లేదని, ఇతర కులాలవారు పూజ చేసుకున్న తర్వాతే వీరిని పూజ చేసుకోవాలంటున్నారని బాధితులు తెలిపారు. ఇంతటి కులవివక్ష గ్రామాల్లో ఉండకూడదని, అధికారులు స్పందించి, కుల వివక్షను రూపుమాపేందుకు ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. కులవివక్షను ఎదుర్కొంటున్న దళితులకు, గిరిజనులకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని బాధితులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

కుమార్తెను హతమార్చిన తల్లిదండ్రులు


క్రైం కార్నర్

ప్రజాశక్తి-కోవూరు

కొడవలూరు మండలంలోని పద్మనాభునిసత్రంలో కుమార్తెను తల్లిదండ్రులు హతమార్చిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, సిఐ సురేంద్రబాబు కథనం మేరకు.. మండలంలోని పద్మనాభుని సత్రం 35 పల్లిపాళెంలో తిరుమూరు వెంకటరమణయ్య, దేవసేనమ్మలకు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి రెండో కుమార్తె శ్రావణి(23) గత 20 రోజుల క్రితం కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రావణి కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో అనుమానం వచ్చి పరిశీలించారు. వారి ఇంటి పక్కనున్న స్థలంలో ఒక ప్రాంతంలో కంప వేసి అనుమానాస్పదంగా కనిపించడంతో డయల్ 100కి ఫోన్ చేశారు. శుక్రవారం ఆ స్థలంలో తహశీల్దారు, ఫోరెన్సిక్ నిపుణుల పర్యవేక్షణలో తవ్వగా శ్రావణి మృతదేహం బయపడింది. క్లూస్ తీసుకొని తిరిగి అక్కడే పూడ్చిపెట్టారు. పోలీసుల కథనం మేరకు.. శ్రావణికి తల్లిందండ్రులు, బంధువుల సమక్షంలో ఆరు సంవత్సరాల క్రితం ఒక వివాహం చేశారు. భార్యభర్తల మనస్పర్ధల కారణంగా ఆ వివాహాన్ని రద్దు చేసుకున్నారు. వీరికి పద్మనాభుని సత్రంలో కూరగాయల దుకాణం ఉంది. ఆ దారిన వస్తూ.. పోతూ.. ఉన్న సమయంలో శ్రావణికి నార్తు ఆములూరుకు చెందిన షేక్.రబ్బానీబాషా అనే మెకానిక్ పరిచయమయ్యాడు. ఈ క్రమంలో సుమారు 20 రోజుల క్రితం కసుమూరు దర్గాలో షేక్ రబ్బానీబాషా అనే వ్యక్తి శ్రావణిని వివాహం చేసుకున్నాడు. ఆమెను నార్తు ఆములూరుకు తీసుకొని వెళ్లాడు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు నార్త్ అములూరులోని రబ్బానీబాషా ఇంటికి వెళ్లి కుమార్తెను కొట్టి బలవంతంగా తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. ఈ విషయమై గొడవలు జరిగి శ్రావణిని కొట్టగా ఆమెకు తగలరాని చోట తగిలి చనిపోయింది. దాంతో ఇంటిపక్కనున్న ఖాళీ స్థలంలో గుంతతీసి పూడ్చిపెట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పోలీసులకు తమ కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసును హత్య కేసుగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్ట్‌పై దాడిని ఖండిస్తూ ఫిర్యాదు

ప్రజాశక్తి-కోవూరు


ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కోవూరు నియోజకవర్గం ఎన్3 విలేకరి అజయ్‌పై దాడిని ఖండిస్తూ ఎపిఇజెయు ఆధ్వర్యంలో శుక్రవారం కోవూరు పట్టణ పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని వినతిపత్రంలో ఎస్ఐను కోరారు. ఈ సందర్భంగా ఎపిఇజెయు జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ రఫి మాట్లాడుతూ ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా ఉండే నాలుగో స్తంభం అయిన జర్నలిస్ట్‌లపై, దాడులకు పాల్పడుతున్నారని ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిపోర్టర్‌పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని, వారు ఎంతటి వారైనా పోలీసులు అరెస్టు చేసి శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని ఎస్ఐను డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎపిఇజెయు జిల్లా ఉపాధ్యక్షులు డి.వి.వరప్రసాద్ ఇతర నియోజకవర్గ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

'జెబి'లో ఆటల పోటీలు ప్రారంభం


మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ రామ్ సామాజిక సేవా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో కావలిపట్టణ, కావలి మండల స్థాయి ఆటల పోటీలు కావలి పట్టణంలోని జవహర్ భారతి కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులను పరిచయం చేసుకొని క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. జెబి కళాశాల యాజమాన్యం ఎంఎల్ఎకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. జవహర్ భారతి కళాశాలలో ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి అరుదైన అనుభూతిని రెక్టార్ వినయ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డికి కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. నాడు జె.బి. కళాశాల విద్యార్థిగా అధ్యాపకుడిగా.. నేడు శాసనసభ్యుడి హోదాలో కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా డాక్టర్ డి.ఆర్. బాలల క్రీడాత్సవాలకు హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి పరుగెత్తి, క్రీడాజ్యోతిని క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి క్రీడాకారుడి దగ్గరికి వెళ్లి కరచాలనం చేస్తూ, ఉత్సాహంగా సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతాయ న్నారు. జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణిస్తున్నది నిరుపేద విద్యార్థులేనన్నారు. జవహర్ భారతి కళాశాల నుంచి ఎన్నో నేర్చుకున్నానని, మొదట విద్యార్థిగా, తర్వాత అధ్యాపకుడిగా పనిచేసిన ఈ చోటికే కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం అదృష్టమని భావిస్తున్నానన్నారు. దేశంలో ఏ మూలకెళ్లినా జవహర్ భారతి కళాశాల మూలాలు కనిపిస్తాయన్నారు. జవహర్ భారతి కళాశాల అభివృద్ధిలో ఏ దశలోనైనా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మందాడి భాస్కర రాజు ఆటల పోటీల ప్రాంగణంగా పేరు పెట్టబడిన ఈ కార్యక్రమానికి రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించగా, విశ్వోదయ రెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, ఆదిలక్ష్మి, రామ్‌సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, జె.బి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు డాక్టర్ ఆర్.మాల్యాద్రి, కోటేశ్వరమ్మ, డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి, పలు పాఠశాలల పి.ఇ.టి.లు, టిడిపి నాయకులు జి.రాజ్‌కుమార్ చౌదరి, గుత్తికొండ కిషోర్ బాబు, కండ్లగుంట మధుబాబు నాయుడు, కాకి ప్రసాద్‌రావు, విశ్వోదయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విజేతలకు విక్టరీ స్టాండ్ మీద మెడల్స్‌తో అభినందిస్తున్న క్రిష్ణారెడ్డి

లేఅవుట్‌లో చెట్లు దగ్ధం

ప్రజాశక్తి-కోవూరు



మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం గ్రామం పూసల కాలనీ వెనక ఉన్న శ్రీ షిరిడి లేఅవుట్‌లో ముళ్ల పొదలలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో పూసల కాలనీవాసులు నిప్పురవ్వలు గాలికి కాలనీపై పడి కాలనీ మొత్తం తగలబడుతుందని భయంతో పరుగులు తీశారు. దానిని గమనించిన మాజీ కోఆప్షన్ జహంగీర్ వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వటంతో హుటాహుటిన ఫైర్ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు.

చెరువు కట్ట ప్రారంభం

ప్రజాశక్తి-జలదంకి

ఎల్ ఆర్ అగ్రహారం చెరువు మరమ్మతులు, చెరువు కట్ట అభివృద్ధికి ఎన్ఎస్‌ఫి నిధులు కోటి 50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన చెరువు కట్టను శుక్రవారం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ మంగళ తిరుమల అధ్యక్షతన నిర్వహించారు. డంపింగ్ యార్డ్ వద్ద కాకర్ల దంపతులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిపి జి.వెంకట రమణయ్య, మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, జలదంకి మండల మాజీ ఉపాధ్యక్షులు తలపనేని మధుసూదన్ రావు, పొరపాటు రామారావు, మాజీ సొసైటీ చైర్మన్ కొర్రపాటి రామారావు, గుర్రం ప్రవీణ్, దగ్గుమాటి మాల్యాద్రి రెడ్డి, పూనూరు రామకృష్ణారెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, జాజుల శివరామయ్య, మందపల్లి మదన్, మందపల్లి మాల్యాద్రి, ఒంటేరు జై చంద్రారెడ్డి, కూరపాటి చిన్న, ఏగురు రఘు, ఉప్పుటూరు సుధీర్ బాబు, గంట అశోక్, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ్‌చైతన్య, ఉమ్మడి పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని ఆత్మకూరు మార్కెట్ కమిటీ ఆవరణంలో ఆత్మకూరు వ్యవసాయ సబ్ డివిజన్ మండలాలైన ఆత్మకూరు, అనంతసాగరం, ఎఎస్‌పేట, గ్రామ వ్యవసాయ సహాయకులకు ప్రకృతి వ్యవసాయం, పంటల సాగుపై జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారి ఎపి సిఎన్ఎఫ్ నెల్లూరు వారు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎపి సిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ మాలకొండయ్య సాంప్రదాయ వ్యవసాయ సాగు వల్ల ప్రకృతికి, నేలకు కలిగే నష్టాలను వ్యవసాయం ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ సి.మారుతీ దేవి, వ్యవసాయ శాఖ అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారులు కిషోర్ బాబు, శ్రీధర్ రెడ్డి, రజిని, ఉద్యాన శాఖ అధికారి కె.రాజశేఖర్, డిఆర్‌సి, ఎఒ శైలజకుమారి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మారుతీదేవి

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా 4వ రోజు తక్కువ ప్లాస్టిక్ వినియోగించుకోవాలని నగర కమిషనర్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా పోలీసుల పాల్గొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే క్రమంలో తక్కువగా వినియోగించాలని ప్రచారం చేశారు. నిత్యజీవితంలో నిరంతరం ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలను దుకాణా దారులకు తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



5వకె రన్ నిర్వహిస్తున్న సిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి నెల్లూరుపాళెం వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ ప్రాంతాలను పరిశుభ్రంగా, స్వచ్ఛతగా ఉంచుకోవాలని, ఎటువంటి చెత్తా చెదారాలను బజారులో వేయవద్దని, పట్టణ ప్రజలకు సూచిస్తూ 5కె రన్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైజలారెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, ఎఇ ప్రసాద్, మెప్మా సిఒ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిని అభివృద్ధి చేసుకుందాం..

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గాన్ని కలిసికట్టుగా మనమందరం అభివృద్ధి చేసుకుందామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయగిరి పట్టణంలోని ట్యాంక్ బండ్‌ను ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆనకట్టలో ప్రస్తుతం జరిగిన పనులను పరిశీలించారు. జరగాల్సిన పనులపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక వెనకబడిందని ఏ ఒక్కరు కూడా ఉదయగిరిని పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. రాజకీయాలు పక్కనపెట్టి అందరం కలిసి కట్టుగా ఉదయగిరిని అన్నివిధాల అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేద్దామని.. ఇప్పుడు ఉదయగిరి అభివృద్ధికి పాటుపడదామన్నారు. కార్యక్రమంలో ఇఇ ఆర్.వెంకటేశ్వర్లు, డిఇ చంద్రమౌళి, ఎఇలు వేణు, సురేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, మండల అధ్యక్షులు బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


ట్యాంక్ బండ్‌ను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

పోషణ మహోత్సవం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పోషక మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం సిడిపిఒ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహార విలువలపై అవగాహన కలిగించామని, చిరుధాన్యాల వల్ల పౌష్టిక ఆహార లోపాలు తొలగించవచ్చని విద్యార్థులకు వివరించామని తెలిపారు. ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించావని, బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగించామని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోటేశ్వరీ, పాఠశాల ప్రిన్సిపాల్, పద్మావతి, పాఠశాల అధ్యాపకులు పద్మ, రాజేశ్వరి, సుప్రజా, పెంచలమ్మ, అనూష, రాజేశ్వరి, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, తదితరులున్నారు.

ఎంఎల్ఎను కలిసిన శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-కావలి : పురపాలక సంఘ న్యాయ సలహాదారుడిగా నియమితు లైన పివి శివప్రసాద్ రెడ్డి శుక్రవారం కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేశారు. తనను మునిసిపల్ లీగల్ సలహాదారుడిగా నియమించడంలో సహకరించినందుకు ఎం.ఎల్.ఎ. కావ్యకు శివప్రసాద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.